సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్

నెహ్రూనగర్: సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శమని పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పేర్కొన్నారు. చుట్టుగుంట పోలేరమ్మ తల్లి గుడి, శ్రీనివాసరావుతోటలో ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి గురువారం జేసీఎస్, కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం అక్టోబర్ 11 నుంచి నవంబర్ 11వ తేదీ వరకు నెలరోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమం విజయవంతానికి గానూ ముందస్తుగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా గృహ సారథులు, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నేరుగా ప్రజల ఇళ్లకు వెళ్లి సీఎం వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించాలని తెలిపారు. గత ప్రభుత్వ సంక్షేమానికి, మన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తేడాల్ని ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ బూటకపు హామీలతో వస్తున్నావు... నీ అబద్ధాలు మాకు తెలుసు... నిన్ను నమ్మం చంద్రబాబు అనే కీలక సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఎటువంటి సిఫార్సులు లేకుండా అందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇన్ని మంచి కార్యక్రమాలు చేపడుతున్న సీఎం వై.ఎస్. జగన్ పాలనను ప్రతి ఒక్కరూ మళ్లీ కావాలనుకుంటున్నారని చెప్పారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజలకు త్వరితగతిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని కుల, మత పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ద్వారా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సచివాలయాల పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక పాదయాత్రలో సీఎం ఇచ్చిన హామీల్ని నెరవేర్చిన విధానాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు, టూరిజం చైర్మన్ ఆరెమండ వరప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సూరసాని వెంకటరెడ్డి, గేదెల రమేష్, నూనె ఉమా మహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, కాంద్రకుంట గురవయ్య, అడకా పద్మావతి, పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, అందుగల సంతోష్, సాదు రాజేష్, తేలుకుట్ల యోగేశ్వరరావు, ఈవూరి వనజాక్షి, టింట్ హౌస్‌బాబు, కంతేటి శ్యామ్, ఖాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్

దశల వారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పట్నంబజారు: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ గురువారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. 44వ డివిజన్ అరుంధతీనగర్ ప్రధాన రహదారిపై రూ. 20లక్షలతో సీసీ రోడ్డు, 250ఎం.ఎం. డయా యూజీడీ పైపులైను, ఆంజనేయపేటలో శిల్పాల బజారులో రూ. 15లక్షలతో సీసీ డ్రెయిన్, పోతురాజుస్వామి ఆలయం రోడ్డులో రూ. 24లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిరి మాట్లాడుతూ నగరంలో దశల వారీగా అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా డ్రెయిన్ల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ వంగల హేమలత, వంగల వలివీరారెడ్డి, పోకల బద్రి, రావెల విజయవర్ధన్, మేరిలత, రజియాబేగం, సురేష్ పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గిరి, నేతలు

వైభవంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు



దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేస్తున్న విప్ అప్పిరెడ్డి, లాలుపురం రాము తదితరులు

పట్నంబజారు: శాసనమండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి జన్మదిన వారోత్సవాలు నగరంలో ఘనంగా జరుగుతున్నాయి. పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్‌లోని కార్యాలయంలో దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), మార్కెట్ బాబు, షేక్ రోషన్, మోతుకూరి వెంకటరత్నం, ఆలా సాంబశివరావు, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. డెప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు యక్కల మారుతి, బోడపాటి ఉషారాణి, బూసి రాజలత, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గనిక ఝాన్సీ పాల్గొన్నారు. బ్రాడీపేటలోని ఆశ్రమంలో దివ్యాంగుల నడుమ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గనిక ఝాన్సీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది. ఏఆర్ యుఆర్ యూత్ నేతలు ఆజమ్ మాలిక్, చల్లా కోటి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని అన్ని అనాథ, వృద్ధ, దివ్యాంగుల ఆశ్రమాలలో కేక్ కటింగ్‌లతో పాటు పండ్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరి, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు క్లస్టర్ ఇన్‌చార్జి నూనె ఉమామహేశ్వరరెడ్డి, యూత్ నేతలు సికిందర్, వంశీ, సుమంత్, సాయి, సంగీతరావు, పవన్, హర్ష, మణి, కోటి, సతీష్ పాల్గొన్నారు.

చిరునవ్వుతో ప్రయోజనాలపై నేడు అవగాహన

గుంటూరు మెడికల్: చిరునవ్వుతో అనేక ఉపయోగాలు ఉన్నాయని డాక్టర్స్ స్మైల్ క్లబ్ వ్యవస్థాపకుడు, డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ తెలిపారు. అక్టోబరు 6న ప్రపంచ చిరునవ్వు దినోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటలకు స్థానిక ఎస్వీఎన్‌కాలనీ పార్కులో, ఉదయం 10 గంటలకు కొత్తపేట పశువుల హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఎస్‌వీఆర్ షుగర్ హాస్పిటల్‌లో, కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్డులోని కారుమూరి హాస్పిటల్‌లో ఉదయం 11 గంటలకు, అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కాలేజీలో మధ్యాహ్నం 3 గంటలకు, పట్టాభిపురంలోని టీజేపీఎస్ కళాశాలలో సాయంత్రం 4 గంటలకు చిరునవ్వు ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నగర ప్రజలంతా హాజరుకావాలని ఆయన కోరారు.

మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

గుంటూరు ఈస్ట్: అమరావతి రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం నుంచి వేళంగిణి నగర్‌లోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వరకు, ఇటీవల చిత్తూరు జిల్లాలో హత్యగావింపబడిన బాలిక భవ్యశ్రీకి న్యాయం జరగాలని కోరుతూ గురువారం అంబేడ్కర్ ఇండియన్ మిషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ ఇండియన్ మిషన్ జోనల్ ఇన్‌చార్జి నళినీ మోహన్, బీసీ నేత పల్లపు శివ మాట్లాడుతూ యావత్తు దేశం నివ్వెరపోయేలా మైనర్‌పై లైంగిక దాడి చేసి హత్య చేసిన, మానవ మృగాల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చట్టాల్ని కఠినతరం చేసి నిందితులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో పల్లపు బ్రహ్మం, దేవెళ్ల శివ, వేముల చలపతిరావు, ఓర్పు గోపాలరావు, శ్రీనుబాబు, కొండలు, గోవిందమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఇండియన్ మిషన్ నాయకులు, కార్యకర్తలు

వృత్తి నిపుణుల కమిటీ సభ్యుడిగా తులసి రామచంద్ర ప్రభు

గుంటూరు మెడికల్: బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక వృత్తి నిపుణుల కమిటీ సభ్యుడిగా గుంటూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ నేత తులసి రామచంద్రప్రభు నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని గురువారం విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తులసి రామచంద్ర ప్రభు, బీజేపీ నాయకుడు తులసి యోగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. యువత మద్యానికి బానిసలుగా మారి విలువైన జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతోపాటు యువతలో వినియోగాన్ని తగ్గించే మార్గాలపై పురందేశ్వరితో చర్చించారు. పార్టీ అధ్యక్షురాలిగా ఆమె సేవల్ని కొనియాడారు.



పురందేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తులసి రామచంద్రప్రభు

క్లుప్తంగా

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి: ఎంపీ



పట్నంబజారు: పేదలకు మేలు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. రింగ్ రోడ్డులోని ఆయన నివాసంలో గురువారం ఫుడ్ బ్యాంక్ స్వచ్ఛంద సంస్థ ఆంధ్రప్రదేశ్ లోగో, టీషర్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ స్వచ్ఛందంగా పేద ప్రజలకు సాయం చేయాలనే తలంపుతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ బ్యాంకు వ్యవస్థాపకురాలు రావెళ్ల భార్గవి, సాయి, శిరీష పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

నెహ్రూనగర్: పెదగొట్టిపాడు సాంఘిక బహిష్కరణ సంఘటనలో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని సామాజికవేత్త, ఇద్వా(ఐడియల్ దళిత్ ఉమెన్ అసోసియేషన్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోళ్లమూడి రాజసుందరబాబు కోరారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం బాధితుల కమిటీ హైకోర్టు ఇచ్చిన తీర్పును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్వో చంద్రశేఖర్‌కు, ఎస్పీకి అందించి న్యాయం చేయాలని కోరారు. ఎఫ్ఐఆర్ నమోదు దశలోనే బాధితులకు నష్టపరిహారాలు అందించాలని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, అధికారులు బాధితులు చెప్పిన అంశాల్ని రికార్డు చేయకుండానే వారికి అన్యాయం చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గుంటూరు ఎస్సీ ఎస్టీ కోర్టులో వేసిన ఫిర్యాదులో 318 మంది బాధితులుగా ఉన్నారన్నారు. సాక్షులుగా ఉన్న తొమ్మిది మంది పిటిషనర్లకు నష్టపరిహారాలు ఏ రీతిగా ఇచ్చారో.. అదే విధంగా బాధితులందరికీ చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో బాధితుల కమిటీ నాయకులు బెజ్జం అన్నపూర్ణ, బూసి జ్ఞానమ్మ, కొచ్చర్ల మార్తమ్మ, బూచి శివ నాగేంద్రం, బూసి శెవరమ్మా, బూసి మౌనిక, పిల్లి ప్రభావతి పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: యువకుడి ఆత్మహత్యపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన బాలభీమసేన భీమయ్య గౌడ్ కుటుంబ సమేతంగా గతనెల 28న గుంటూరులోని భారత్‌పేట 9వ లైనులో నివసించే బంధువుల ఇంటికి వచ్చాడు. బుధవారం ఆయన కుమారుడు రామాంజయ్య (22) బంధువులకు చెందిన మరో రేకుల గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

వినయంతోనే విద్యకు సార్థకత



విద్యార్థులకు సర్టిఫికెటు బహూకరిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి, భాష్యం రామకృష్ణ

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యతో పాటు వినయం ఉంటేనే ఆ విద్యకు సార్థకత చేకూరుతుందని నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ జె. విజయలక్ష్మి పేర్కొన్నారు. చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో గురువారం భాష్యం మెడీ ఎయిమ్స్ ఆధ్వర్యంలో బయో క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జరిగిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ భాష్యంలో చదువుకుని ఉన్నత స్థాయిలో వైద్యులుగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు విద్య నేర్పిన విద్యాసంస్థను, గురువుల్ని మరువకుండా రాబోవు తరాలకు ప్రేరణగా నిలుస్తున్నారని తెలిపారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించి గొప్ప వైద్యులుగా జీవితంలో స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్విజ్ పోటీల ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. తద్వారా రాబోవు తరగతుల్లో అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన 8,9,10 తరగతుల విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకం

గుంటూరు ఎడ్యుకేషన్: సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో స్టాటిస్టిక్స్ బోధించేందుకు అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు అర్హత గల అభ్యర్థులు ఈనెల 10లోపు దరఖాస్తు చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి గురువారం తెలిపారు. ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్‌లో 55 శాతం కంటే ఎక్కువ మార్కులున్న వారు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు కళాశాలలోని గణిత శాస్త్ర విభాగంలో దరఖాస్తుల్ని సమర్పించాలని సూచించారు.